శ్రీ కాళేశ్వరి ఎంటర్‌ప్రైజస్


వింతకధ

([illegible])

ఉత్పత్తి... వి. ఎస్. బోస్

నిర్మాత వి. చక్రధరరావు

[illegible]



తారాగణం

కృష్ణ, వాణిశ్రీ
గుమ్మడి, సాక్షి రంగారావు, నల్ల రామ్మూర్తి, దేవదాస్
యం. వి. చలపతిరావు, పి. వెంకటేశ్వరరావు, సత్తిబాబు
మోదుకూరి సత్యం, నాగరాజ్, టి. చలపతిరావు, బాబ్జీ, ప్రకాష్
శ్రీ. శే. లీలారాణి, ఝాన్సీ, వి. విజయలక్ష్మి, ఉష
రాజేశ్వరి, బి. విజయలక్ష్మి, మాస్టర్ హరి మొ॥
గౌరవ నటుడు : జగ్గయ్య

సాంకేతిక నిపుణులు :

కథ : ఎ. టి. కోవూర్
మాటలు : ముళ్ళపూడి వెంకటరమణ
పాటలు : దేవులపల్లి కృష్ణశాస్త్రి, డా. సి. నారాయణరెడ్డి, ఆరుద్ర, దాసం గోపాలకృష్ణ
సంగీతం : పుగళేంది
ఛాయ : కె. యస్. ప్రసాద్
కూర్పు : కోటగిరి గోపాలరావు
నృత్యం : రాజు - శేషు, తంగప్పన్
కళ : సూరపనేని కళాధర్
అలంకరణ : జి. మాధవరావు, రమేష్, సి. మాధవరావు, పి. మాధవయ్య
ఆహార్యం : యస్. సత్యం
స్థిరచిత్రాలు : జె. శ్యామ్‌కుమార్
పబ్లిసిటీ డిజైన్స్ : ఈశ్వర్
పబ్లిసిటీ ఇన్‌చార్జి : మహాత్రిస్

ప్రెస్ రిలేషన్స్ : భరద్వాజ
సహకార దర్శకుడు : యస్. వి. కృష్ణారావు
సహాయ దర్శకులు : కె. రామకోటేశ్వరరావు, డి. బసవశంకరరావు
ఆపరేటివ్ కెమెరామన్ : యస్. నాగరాజన్
ప్రొడక్షన్ కంట్రోలర్ : డి. కోటేశ్వరరావు
నిర్మాణ నిర్వహణ : పి. సూరిబాబు, బి.ఎ.,
రికార్డింగ్ & రీరికార్డింగ్ : ఎ. ఆర్. స్వామినాథన్
అవుట్‌డోర్ యూనిట్ : ఎక్విప్‌మెంట్ హైరర్స్
లాబొరేటరీ : విజయా
ప్రొడక్షన్ మేనేజర్స్ : సి. యస్. సత్యం, కె. మూర్తి
స్టుడియోలు : న్యూటోన్, శారదా

నేపథ్యం : పి. సుశీల, యస్. జానకి, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం
డిస్ట్రిబ్యూటర్స్ ... ఆంధ్రప్రదేశ్ - రాజశ్రీ
మైసూర్ - మూవీలాండ్ మూవీస్
నిర్మాత : వి. చక్రధరరావు - దర్శకత్వం : వి. యస్. బోస్

వింత కథ • • కథాసంగ్రహం

జీవితాన్ని రంగుటద్దాలలోంచి చూచే స్వభావంగల చిలిపి చిన్నారి రాధ ఆగర్భ శ్రీమంతుడు రాజారావు ఏకైక కుమార్తె. కాలేజీలో చదువుకుంటున్న రాధకి తెలుగన్నా, తెలుగు పండితులన్నా చాలా చులకన. అయితే కొత్తగా వచ్చిన తెలుగు లెక్చరర్ కృష్ణ ఆమె అభిప్రాయాన్ని తారుమారు చేశాడు. పరమ బోర్ అనుకున్న తెలుగు పాఠాలు అరటి పండు వలిచి చేతిలో పెట్టినట్టు చెప్పాడు. తెలుగే కాకుండా తెలుగు లెక్చరర్ కృష్ణ కూడా రాధకి "మోస్ట్ ఇంటరెస్టింగ్" సబ్జక్టు అయిపోయాడు.

"అభిజ్ఞాన శాకుంతలం" రాధకి చెబుతున్న కృష్ణ తనే దుష్యంతుడిగా మారిపోయి ఊహాలోకంలో విహరించి రాధలో విరహాన్ని రెచ్చగొట్టాడు. అయితే రాధ మనసుని అర్థం చేసుకున్న రాజారావు సహృదయతవల్ల విషాద గీతాలాపనలు, విరహప్రలాపనలూ అవసరం లేకుండానే రాధాకృష్ణులు దంపతులయ్యారు. తన మంచితనానికి మారుగా ఒక్క మనవణ్ణి ప్రసాదించమని కూతుర్ని మరీ మరీ కోరాడు రాజారావు. యితే యిక్కడే వుంది ఓ తిరకాసు. పాలపొంగులాంటి యవ్వన, చెలరేగే కోర్కెలు, అందం, చదువు, సంస్కారం అన్నీ వున్నా కృష్ణ ప్రవర్తన రాధ మనసులో ఆలోచనలు రేకెత్తించింది.

ఆకాశంలోకి ఎగిరిన కోర్కెల గుర్రాల రెక్కలు విరిగిపోయాయి. స్వర్గధామం అవుతుందనుకున్న మొదటిరాత్రి నిరాశ నిట్టూర్పుల మయం అయింది. ఒక్క మొదటి రాత్రి కాదు... ఆ తరువాత వరుసగా ప్రతి రాత్రికూడా శివరాత్రి అయింది. నాలుగు సంవత్సరాలు గడిచిపోయినా మనవణ్ణి ఎత్తుకుని మురిసిపోవాలన్న రాజారావు ఆశ గగన కుసుమం అయింది. భూతవైద్యులు, ప్రేతవైద్యులు ఓటమి అంగీకరించారు. చివరకి రాజారావుకి అల్లుడిమీద కోపం వచ్చింది. అయితేఅనురాగమూర్తి అయిన భర్త ఆప్యాయతలో స్త్రీజీవితాన్ని చరితార్థంచేసే ముఖ్య విషయాన్ని కూడా మరిచిపోయి – జీవిస్తున్న రాధ – అకస్మాత్తుగా భర్తను ద్వేషించింది. పెట్టా, బేడా సర్దుకుని పుట్టింటికిప్రయాణంఅయింది. వెళుతూ వెళుతూ "మనోవర్తి మానాన్న పంపిస్తాడు" అనిచెప్పి మరీ పోయింది.

ఏమిటీ వింత! భార్య భర్తకి మనోవర్తి పంపించడం ఎక్కడైనా వుందా! ప్రాణంకన్నా ఎక్కువగా ప్రేమించిన రాధ ప్రేమ ద్వేషంగా ఎందుకు మారింది. ఏమో—! అందుకే అయింది రాధాకృష్ణుల కథ "వింత కథ" ఆ వింతేమిటో చూడండి మరి!...—!

వింత కథ - పాటలు

పద్యం నెం 1 పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం.

ప్రాంచద్భూషణ బాహుమూల రుచితో పాలిండ్లు పొంగార
పై యంచుల్ మోవగ కౌగిలించి అధరం బాసింప,
"హా శ్రీహరీ" యనుచున్ బ్రాహ్మణుడోరమోమిడి
తదీయాంసద్వయంబంటి
పొమ్మంచున్ ద్రోచెన్; కలంచునే సతుల మాయల్
ధీరచిత్తంబులన్

పద్యం నెం. 2 పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

పాటున కింతులోర్తురె కృపారహితాత్మక నీవు త్రోవ, ఇచ్చోట
భవన్నఖాంకురము సోకె కనుంగొనుమంచు చూపి అప్పాటలగంధి
వేదన నెపంబిడి యేడ్చె కలస్వనంబుతో
మీటిన విచ్చుగుబ్బ చనుమిట్టల అశ్రులు చిందువందగన్.

పద్యం నెం. 3 పాడినవారు యస్. పి. బాలసుబ్రమణ్యం

తల్లిం దండ్రియు నన్ను గావని మనస్తాపంబునన్ పొక్కగా,
ఇల్లాలార్తి కృశింపగా. సవనవహ్ని శ్రేణి చల్లారగా,
ఇల్లున్ శూన్యత నొంది సొంపు చెడగా యిచ్చోట నే చిక్కి
ఓ పుల్లాంభోరుహనేత్ర! ఏ సుఖమతిన్ భోగించెదన్ చెప్పవే!

పాట నెం. 1

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి
పాడినవారు : యస్.పి. బాలసుబ్రమణ్యం

ఆగు! రవంత ఆగు!
ఓ మలుపుల ఒంపులవాగు!

కరిగించకు ఈ స్వప్నం
కదిలించకు నా స్వర్గం
అల మునికుమారివని అనుకోనీ
ఒక వనమయూరివని అనుకోనీ॥

ఎరుగుదు నిను ఎప్పటినించో
　　ఎదురుచూతు ఏనాటినించో
అలనాటి ఆశ్రమవాటిలో
　　నడయాడే కన్నె లేడివనీ
ఒక మావి బోదెపై ఒరిగి
　　ఊగాడే వన్నెలాడివనీ
పొదచాటున మెసలే తుమ్మెదలే
　　అటుపొంచి చూచు నీ కన్నులనీ—అనుకోనీ
కవిదేవుని మానస సరోవరం
　　కదిలించిన ఓ కలహంసీ
దివిజమోహినీ అమృతవాహినీ
　　తెలుసు నాకు నీవెవరో
ఏ తపసి మనసు భావించెనో
　　ఏ తరుణి సొగసు ప్రసవించెనో
కరుణించిన కల్పతపోవనిలో
　　విరబూచిన వసంతలక్ష్మివనీ— అనుకోనీ॥

పాట నెం. 2　　　　　　　　　　　　　　　　రచన : ఆరుద్ర
పాడినవారు : యస్. జానకి అండ్ పార్టీ

పెళ్ళి సూరేళ్ళ పంట ఓయమ్మా
వీళ్ల అందాల జంట ఔనమ్మా
　　తొలిరేయి మరలా రాదమ్మా
　　ఈ తొలిహాయి మరచేది కాదమ్మా॥
పాలకడవలో ఆలూమగలు
గాలించి తీయాలి నగలు — గారాల నగలు
బువ్వాల బంతిలో నవ్వులే కలబోసి
భుజియించగలగాలి వగలు — మురిపాల వగలు
గంధాలు పూసే మునివేళ
మగగుండె తొక్కిందండి పరవళ్ల

పన్నీటి జల్లుతో వెనుకాక తగ్గించి
పైటచాటున నవ్వే పలుమార్లు—పడతి పలుమార్లు॥
పంతాలతో ఇపుడు బంతులాడేరు
ఏకాంతమున ఎంత ఆడేరో—ఏ సరసమాడేరో
ఒకరికి ఇంకొకరు ఒక్కింత తగ్గరు
ఈ ఏడు వీళ్ళు ఇద్దరు—మీదవేకి—కావాలి ముగ్గురు॥

పాట నెం. 3

రచన : ఆరుద్ర
పాడినవారు : పి. సుశీల

తొలికారు మేఘాలు తొంగిచూశాయి
తొలి ప్రేమరాగాలు పొంగులెత్తాయి
మనకు ఈ లోకమే ఉయ్యాల
మనసు ఊగింది కొత్త ప్రణయాల
నేలను నింగి ముద్దాడుచోట
నేడు పగలే వెన్నెల తోట
విరిబాలపైట చిరుగాలి తొలగించ
పదను తేరింది పరువం—కదను తొక్కింది కామం ॥మనకు॥
పూచిన పొదల సారెగదుల
వేచివున్నాయి చిలకలు—మోహాల చిలకలు
మరుమల్లె పువ్వొడి—మదనాగ్ని ఎదరేపు
తపరాజు వచ్చాడు వడిగా—కౌగిట చేర్చాడు కసిగా ॥మనకు॥
లేచిన కెరటం పడి విరిగింది
లేత వలపుల కల మిగిలింది
అలసిన చెలియ ఒడిలోన పవళించ
తెలిసిపాడే సురాగం—బిగియసాగే అనుబంధం....

పాట నెం. 4

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రమణ్యం

ఆమె : ఎదురుచూసిన కాముని పున్నమి
ఈనాడే ఈనాడే

ఎదలో పయ్యెదలో
పదును కోరికలు పొరలాడే॥
తడిసిన కురులే కోడెనాగులై
తనువుపైన పారాడెనులే
విరిసిన మరులే మెరుపుతీగలై
నరనరాలలో ఉరికెనులే॥
పొంగే వయసు ఏ బంధాలకు
లొంగిపోనని అంటున్నది
ఇంద్రజాలమా? కాదు కాదు
ఇది చంద్రజాలమే అనిపిస్తున్నది॥
అతడు : నా వూపిరి నీ వూపిరి అల్లుకుపోనీ
ఆ పెదవీ ఈ పెదవీ అద్దుకుపోనీ
కలవని అంచులు రెండూ కలుసుకోనీ
తెలియని రుచులు ఈ క్షణమే-

పాట నెం. 5 రచన : దాసం గోపాలకృష్ణ
పాడినవారు : పి. సుశీల

గోరంత దీపము కొండలకు వెలుగు
నా చిట్టి కన్నయ్య నా యింటి వెలుగు
మురిపాల మాటలు ముత్యాల మూటలు
మూగవోయిన నాకు ముద్దుముచ్చటలు॥
వెన్నెల దొరకొరకు అందాల రాముడు
వెన్న ముద్దల కొరకు అల్లరి కృష్ణుడు
గారాలె పోయారు మారాము చేశారు
తనయులను సవరించి తల్లులు తరియించారు
ముద్దు ముద్దుకు నువ్వు ముద్దుచేయాలి
నీ బొజ్జ నిండాలి నా బ్రతుకు పండాలి॥
అడుగులేయుట నేర్చి ఆడాలి పాడాలి
చదువులెన్నో చదివి పదవుల్లు పొందాలి

ఆలుబిడ్డలతో వుండాలి హాయిగా వుండాలి
అడుగడుగునా నీకు గుర్తుండాలి అమ్మ —గుర్తుండాలి॥
ముమ్మాటికీ నాకు ముందు జన్మంటేను
బ్రహ్మనే ఎదిరించి అమ్మగా పుడతాను
ఈ పేగుబంధము ఈ ప్రేమపాశము
ఏడేడు జన్మలకు ముడిపడే వుండాలి
బుద్ధి బుద్ధిగా నువు పెద్దకావాలి
నీ నీడనుండాలి నానోము పండాలి॥

పాట నెం. ౬ — రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : యస్. పి. బాలసుబ్రమణ్యం

ఎదురు చూచిన కామిని పున్నమి
ఆనాడు కాదు ఈనాడే
ఎదలోపి పొదలోన
తుమ్మెదలు ఝుమ్మని చెలరేగే॥
ఊహల తరగల నురగలపైన
ఊర్వశియే ఉదయించెనులే
లలిత భావ కర్పూరవాటిలో
లకుమ అందెలే రవళించెనులే॥
ఎన్నడు చూడని వెన్నెల కన్నెలు
కిన్నెరసానులై కులికెనులే
ఎన్నోజన్మల మూగరాగాలు
ఎంకిపాటలై పలికెనులే॥
ఆమేని ఒంపులలోన ఒక మెలికనై పోదునా
ఆ మెత్తని గుండెపైన ముత్యాలదండనై పోదునా
ఆ ముద్దుమోముపైన నేనొక ముచ్చటనై పోదునా
ఆ కంటి పాపలోనా నేనొక పాపనై పోదునా॥

శ్రీ పద్మనాభ ప్రింటింగ్ వర్క్స్, విజయవాడ-౨.